క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం పెద్దశంకరంపేటలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, నాయకులు మానిక్యం, చంద్రకాంత్, నరేశ్, యాదయ్య ఉన్నారు.

హెచ్‌ఎంల బాధ్యతల స్వీకరణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల వ్యాప్తంగా ఆరు ఉన్నత పాఠశాలలు ఉండగా, ఐదు ఉన్నత పాఠశాలల్లో బదిలీపై వచ్చిన హెచ్‌ఎంలు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వర్తించిన పి.విఠల్ మండలంలోని సోమక్కపేట్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలకు వేదశ్రీ, చండూర్ ఉన్నత పాఠశాలకు హరిసింగ్, చిట్కుల్ ఉన్నత పాఠశాలకు నాగరాజు, గౌతాపూర్ ఉన్నత పాఠశాలకు కృష్ణ బాధ్యతలు తీసుకున్నారు. కాగా ఫైజాబాద్ ఉన్నత పాఠశాలకు తారాసింగ్ ఉన్నారు. హెచ్‌ఎం స్థానచలనాలతో మండలంలోని అన్ని పాఠశాలలకు హెచ్‌ఎంల స్థానాలు భర్తీ అయ్యాయని ఇన్‌చార్జ్ మండల విద్యాధికారి బుచ్చానాయక్ అన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సర్పంచ్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని టీ.మాందాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ భిక్షపతిగౌడ్ భూమిపూజ చేశారు. బుధవారం ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సహకారంతో రూ.20 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యేతో పాటు జెడ్పీటీసీ మాధవిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, వార్డు సభ్యులు సిద్దయ్య, కిషన్, పద్మయ్య, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బీమరి మల్లేశం, నీరుడి నారాయణ, శివలింగంగౌడ్ పాల్గొన్నారు.

నిమజ్జనానికి చెరువు పరిశీలన


ఏర్పాట్లపై సమీక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారులు

నర్సాపూర్: వినాయక నవరాత్రుల అనంతరం నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, సీఐ షేక్‌లాల్ మధార్, ఎస్‌ఐ శివకుమార్ బుధవారం రాయరావు చెరువు వద్ద పరిశీలించారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతంలో వెలుతురు కోసం విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, చెరువు వైపు ఎవరు వెళ్లకుండా బ్యారికేడ్లు, అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు బ్యారికేడ్లు, లైట్లు ఏర్పాటు చేయనున్నామని కమిషనర్ వెంకట్ గోపాల్ తెలిపారు.

సన్మానం


వృద్ధులను సన్మానిస్తున్న లయన్స్ ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): లయన్స్ క్లబ్ చైర్మన్ దామోదర్‌రావు మనవరాలు దేవకి జన్మదినం సందర్భంగా క్లబ్ ప్రతినిధులు బుధవారం నిరుపేదలకు గొడుగులతో పాటు సాందీపనీ వేద పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు వారు వృద్ధులను సన్మానించడంతో పాటు మొక్కలు నాటారు. లయన్స్‌క్లబ్ స్నేహబంధు జోన్ చైర్మన్ ఐరేని రవీందర్‌గౌడ్, క్లబ్ అధ్యక్షుడు రమేశ్, చార్టెడ్ ప్రెసిడెంట్ గంగం కృష్ణమూర్తి, డీసీలు బాదె గురువయ్య, సతీశరావు, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్యకు జేజేలు


అల్లాదుర్గంలో వినాయకుడికి పూజలు చేసిన భక్తులు


చిన్నశంకరంపేట(మెదక్): కుమ్మరిపల్లిలో..


కాడిపల్లిలో ..

నర్సాపూర్: నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కాలేజీలో బుధవారం వినాయక నిమజ్జనం చేశారు.

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక మండపాల వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మాధవనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళిపంతులు పూజలు నిర్వహించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి.


నర్సాపూర్‌లోని వైపర్ కాలేజీలో ..


పెద్దశంకరంపేట(మెదక్): పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఉత్సాహంగా ఎంజేపీలో క్రీడలు


తునికి ఎంజేపీలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి ఎంజేపీ గురుకుల పాఠశాలలో మండల బాలుర ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్ ఫెడరేషన్) క్రీడాపోటీలు బుధవారం ముమ్మరంగా జరిగాయి. కౌడిపల్లి ఉన్నత పాఠశాల పీడీ రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 ఖోఖో పోటీల్లో తునికి ఎంజేపీ ప్రథమ బహుమతి, కౌడిపల్లి టీటీడబ్ల్యూఆర్‌ఎస్ ద్వితీయ బహుమతి పొందాయి. వాలీబాల్‌లో కౌడిపల్లి ఎంజేపీ ప్రథమ, భుజిరంపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, కబడ్డీలో తునికి ఎంజేపీ ప్రథమ, కౌడిపల్లి టీటీడబ్ల్యూఆర్‌ఎస్ ద్వితీయ బహుమతి పొందాయి. అండర్ 17లో కబడ్డీలో టీటీడబ్ల్యూఆర్‌ఎస్ ప్రథమ, కౌడిపల్లి ఎంజేపీ ద్వితీయ బహుమతి పొందినట్లు పీడీ తెలిపారు. కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ శివప్రసాద్, పీడీ రాజన్న, వివిధ పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా బిల్లుపై హర్షం

నర్సాపూర్: పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లిగోపి అన్నారు. ఆయన పలువురు నాయకులతో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడారు. మట్టి అక్రమాలు చేస్తున్న వారిని బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సురేశ్, నాయకులు రఘువీరారెడ్డి, మల్లేశ్‌గౌడ్, రవిగౌడ్, ఆంజిగౌడ్, రాజేందర్ పాల్గొన్నారు.

వినాయక మండపాల పరిశీలన


నార్సింగిలో వినాయక మండపంలో రెవెన్యూ అధికారులతో యువకులు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో రైజింగ్ స్టార్ యూత్ అసోషియేషన్ వారు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని బుధవారం రెవెన్యూ, పోలీస్‌శాఖ వారు దర్శించుకున్నారు. ప్రశాంతంగా నిమజ్జన చేయాలని ఎస్‌ఐ అహ్మద్ మోహినుద్దీన్ సూచించారు. అంతకుముందు వారు పట్టణంలో పలు వినాయక మండపాలను సందర్శించారు. ఆర్‌ఐ నవీన్, సర్వేయర్ శ్రీకాంత్, యూత్ అధ్యక్షుడు రాజేశ్, దాసు, నరేశ్, చందు, శ్రీకాంత్, సుమన్, అరవింద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవపై విద్యార్థులకు పోటీలు

నిజాంపేట(మెదక్): ఈనెల 15 నుంచి అక్టోబర్ 2 వరకు గాంధీ జయంతి వరకు గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవపై వేద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నందిగామ సర్పంచ్ లద్ద ప్రీతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం నందిగామ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దేవరాజ్‌గౌడ్, గ్రామ కార్యదర్శి హరిఫ్ హుస్సేన్, ఉప సర్పంచ్ రాజం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపేటలో...

నిజాంపేట మండల కేంద్రంలో బజరంగదళ్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద విద్యార్థులకు రామాయణం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరి, జీపీ స్వామి,


నిజాంపేటలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

తిరుపతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఏటిగడ్డ మాందాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఏగొండ, ఉపాధ్యాయులు చంద్రకాంత్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని టెంకటి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మైక్రో ఫైలేరియాకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ.. 6, 7 ఏళ్ల లోపు చిన్నారులకు మైక్రో ఫైలేరియా గుర్తించేందుకు రక్తపరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ యాదయ్య, ఎల్‌టీ పాల్, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, శివలీల, నాగమణి, వెంకటేశం, సిబ్బంది శైలజ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించండి


నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తూప్రాన్: ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక పార్లమెంటు సమావేశంలోనే చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, సర్గల పరశురాములు, కిచ్చారి యాదగిరి, కాలకంటి సత్యనారాయణ, గిరి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు


కొల్చారం(నర్సాపూర్): వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ

రామాయంపేట(మెదక్): వరి పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి యాదగిరి అన్నారు. నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారి వరి, ఇతర పంటలను పరిశీలించారు. వరి పంట చేలో మొగి పురుగును గమనించిన రైతులకు నివారణ పద్ధతులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొగి పురుగు నివారణకు కార్టీప్ హైడ్రోక్లోరైడ్ నాలుగు వందల గ్రాముల మందును రెండు వందల లీటర్లలో కలిపి పంట చేలపై పిచికారీ చేయాలని సూచించారు. పంటలకు పురుగు సోకితే ఇష్టం వచ్చినట్లు మందులు చల్లకుండా రైతులు ముందుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్రిమి సంహారక మందులు అధికంగా వినియోగిస్తే నష్టం వాటిల్లుతుందని ఏఓ హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి దివ్య, రైతులు పాల్గొన్నారు.

వరిలో కాండం తొలుచు పురుగు నివారణ

కొల్చారం(నర్సాపూర్): మండలంలో వరి పంటను కాండం తొలుచు, ఆకు ముడత తెగులు ఆశించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో బుధవారం ఎనగండ్ల గ్రామంలోని వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ కాండం తలుచు పురుగు ఆశించడం ద్వారా వరికి కలిగే నష్టం, నివారణ చర్యలపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. వీటి నివారణకు రైతులు క్లోరంట్రానిలిప్రోల్ మందును 60మీ.లీ తీసుకొని నీటిలో కలిపి పిచికారీ చేసినట్లయితే వరిని ఆశించిన పై తెగులు నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు ఉన్నారు.

పంటపొలాల సందర్శన

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేటలోని పలు పంటలను మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ సందర్శించారు. ఏఓ వెంట ఏఈఓ రజిత ఉన్నారు.

ఆయిల్‌పామ్ పంటసాగుపై అవగాహన


పంటలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

మనోహరాబాద్(తూప్రాన్): రైతులు తమ పంట పొలాల్లో ఆయిల్‌పామ్ పంటలను సాగు చేసి లాభాలను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి స్రవంతి అన్నారు. బుధవారం మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ పంటలపై అవగాహన కల్పించారు. ఏఈఓ సచిన్, రైతులు తదితరులుపాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌లను క్షేత్రస్థాయి సహాయకులుగా తీసుకోండి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న సీనియర్ మేట్లను క్షేత్రస్థాయి సహాయకులుగా (ఫీల్డ్ అసిస్టెంట్)గా తీసుకోవాలని ఎంపీడీఓకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేట్లు మూడేళ్లుగా మేట్లుగా పని చేస్తున్న 8 మందిని ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా తీసుకోవాలని ఎంపీడీఓ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీరిలో రామకృష్ణ, నాగమణి, భిక్షపతి, ప్రవీణ్, శివశంకర్, రాజేశ్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.


ఎంపీడీఓ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న మేట్లు

రైతుల ప్రాణాలతో విద్యుత్ శాఖ చెలగాటం

- అందుబాటులో లేని విద్యుత్ సిబ్బంది

హవేళిఘణాపూర్(మెదక్): పంట పొలాల వద్ద రైతులు కరెంట్ సరిగ్గా సరఫరా కాకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా.. పట్టించుకోకపోవడంతో రైతులు చేసేదేమీ లేక వారే స్వయంగా రిపేరు చేసుకుంటున్నారు. బుధవారం మండల పరిధిలోని బ్యాతోల్ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా దానిని తీసుకెళ్లినా.. కనెక్షన్ సరిగ్గా ఇవ్వకపోవడంతో లైన్‌మెన్‌కు సమాచారం అందించగా రాలేదు. దీంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు స్వయంగా ఇలా రిపేరు చేశారు.


ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతు చేస్తున్న రైతులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం ఎంఆర్‌సీ కేంద్రంలో అధికారులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, ఎస్‌ఐ నారాయణగౌడ్, ఎస్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పోచయ్య, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రణీద్‌కుమార్, ఎస్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, సత్యనారాయణ, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష హరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు

ఆరోగ్య మేళా

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్)లు బుధవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో ఎంఎల్‌హెచ్‌పీ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కళాశాలలో మాక్‌పోలింగ్

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్ రావు, అధ్యాపకులు పరమేశ్వర్, అనిత ఆధ్వర్యంలో జరిగిన మాక్‌పోలింగ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలీస్వరమ్మ, సంజీవయ్య, భిక్షపతి, మల్లయ్య, రవళి, సందీప్ గౌడ్, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **అంగన్‌వాడీ కేంద్రంలో టీహెచ్‌ఆర్ పంపిణీ**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని బండపోతుగల్‌అంగన్‌వాడీ కేంద్రంలో శివ్వంపేట మండలం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష అంగన్‌వాడీ కేంద్రం లబ్ధిదారులకు టీహెచ్‌ఆర్ పంపిణీ చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సాపూర్ సీడీపీఓ హేమభార్గవి ఆదేశాల మేరకు మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు 15 రోజులకు సంబంధించిన బియ్యం, పప్పు, కోడిగుడ్లు, పాలు, మంచి నూనె పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఓఏలు పాల్గొన్నారు.

◆ **గణేశ్ గడ్డవద్ద పూజలు**

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని గణేశ్ గడ్డవద్ద బుధవారం కాంగ్రెస్ నేత త్రిష దామోదర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ త్రిషదామోదర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావ్, సీనియర్ నాయకుడు శ్యాంరావ్ కులకర్ణి, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు కులకర్ణి, పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

◆ **కెమికల్ పరిశ్రమతో ఇబ్బందులు**

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కెమికల్ పరిశ్రమతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని బుధవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని నవాబుపేట గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సూచిపేట్ న్యూట్రిసైస్ కెమికల్ పరిశ్రమతో వచ్చే వ్యర్థాల వల్ల చెరువు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు సురేష్‌గౌడ్, నర్సింహారెడ్డి, మహేశ్ ఆరోపించారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

◆ **అభివృద్ధికి స్థలం విరాళం**

చేగుంట(తూప్రాన్): చిన్నశివునూర్ గ్రామ అభివృద్ధికి తన సొంత స్థలాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దానంగా అందించినట్లు సర్పంచ్ అశోక్ తెలిపారు. బుధవారం రోజున చిన్నశివునూర్ సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మైనంపల్లిని హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మైనంపల్లిని కలిసిన వారిలో సర్పంచ్‌తో పాటు నాయకులు, ఉపసర్పంచ్ స్వామి, వార్డు మెంబర్లు ఉన్నారు.

◆ **క్షీరాభిషేకం**

రామాయంపేట(మెదక్): ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బుధవారం నార్సింగి మండల కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళా మోర్చా మండలశాఖ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కార్యదర్శి దివ్యలత, నాయకులు బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, గంగాధర్, స్వామి, రమేశ్, వస్రాం, తదితరులు పాల్గొన్నారు.

◆ **పాఠశాలలో అన్నదానం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంచేగుంటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు అనీల్ మాట్లాడుతూ లయన్స్ గవర్నర్ శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ ప్రతినిధులు నాగరాజు, సూర్యప్రకాశ్, శంబుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ **చేయూత**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని 54 మంది ఆర్థికంగా వెనకబడి అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు బంధన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని కాళ్లకల్, కోనాయపల్లి(పీటి), జీడిపల్లి, వివిధ గ్రామాలకు చెందిన 54 మందికి ఒక్కొక్కరికీ రూ. 12 వేల విలువైన కిరాణ సామగ్రిని కాళ్లకల్‌లో అందించిన్నట్లు సంస్థ ప్రతినిధులు దీపక్‌దాస్, శ్యామల్‌రాయ్, ఏరియా కోఆర్డినేటర్ నవీన్ సర్కార్, సతీశ్, బ్రాంచ్ మేనేజర్ భుక్యా కిరణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు.

◆ **చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి**



వెల్దుర్తి(తూప్రాన్): వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన మండలంలోని కుకునూర్ గ్రామానికి చెందిన దుర్గపతి లక్ష్మమ్మ(80) చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.